# <u>కేరళ వరద బాధితులకు సహాయం ...</u>

తూర్పుగోదావరి :

ఇటీవల కేరళ రాష్ట్రంలో సంభవించిన వరదల్లో నష్టపోయిన బాధితులను ఆదుకొనేందుకు అమలాపురం నకు చెందిన శ్రీనిధి మల్టిస్పెషలిటీ హాస్పిటల్స్ ముందుకు వచ్చాయి..మమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఆద్వర్యంలో శ్రీనిధి హాస్పటల్స్ యాజమాన్యం సోమవారం కాకినాడలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాను కలిసారు..ఈ సందర్భంగా వారు ఒక లక్ష రూపాయల చెక్కును కేరళ వరద బాధితుల సహాయార్ధం కలెక్టర్ మిశ్రాకు హాస్పిటల్స్ యాజమాన్యం అందజేసారు.. అదేవిధంగా జిల్లాలో ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా ఉచిత వైద్యసేవలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్దమేనని కాకినాడ సన్ రైజ్ ,అమలాపురం శ్రీ నిధి హాస్పిటల్స్ఎండి భూపతిరాజు సత్యనారాయణ రాజు కలెక్టర్ మిశ్రాకు తెలిపారు.. తూర్పుగోదావరి జిల్లాలో ఇటీవల వర్షాలు,వరదలతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయని,వరద పభావిత ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి వైద్య సేవలు అవసరమైనా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తమ సేవలను ఉపయోగించుకోవాలని సత్యనారాయణ రాజు కలెక్టర్ కార్తికేయ మిశ్రాను కోరారు.వీరితోపాటు భూపతిరాజు రవివర్మ, డాక్టర్ జోత్స్న,డాక్టర్ భరత్,ఎండి జె.సుబ్బరాజు లు వరద బాధితులకు సహాయం చేసారు..దీనితోపాటు ముమ్మిడివరం బ్రాహ్మణ పురోహిత సంఘం సమకూర్చిన ముప్పై వేల రూపాయలు ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు కలెక్టర్ మిశ్రాకు అందజేశారు ....